# కొత్తనిబంధన




**NEW COVENANT**

**నిత్యత్వము నుండి నిత్యత్వమునకు** **కొత్త నిబంధన** **మూడవ పాఠము**

ఉద్యోగనియామకులు (employers) తమ ఉద్యోగుల (employees)తో నిబంధనలు చేసుకొందురు. ఒక నిర్ణీత సమయము లేదా ఉత్పత్తి నిమిత్తము వారు కొంత మొత్తము సొమ్ము మరియు ఇతరములైన లాభములను తమ పనివారలకు అనుగ్రహింతురు. పాఠశాలలు మరియు సంస్థలు తమ విద్యార్థులతో నిబంధనాత్మక సంబంధముల (covenant relation-ships)లోనికి ప్రవేశింతురు. విద్యార్థులు నిబంధనను తప్పక అంగీకరించి, జీవితములో వారి అంతస్తులో ఒకమార్పు తథ్య మగుటకు తమ్మునుతాము ఈ కార్యక్రమమునకు అన్వయించుకొనవలసియున్నది. "నిబంధన" అనుమాట ఒప్పందము (arrangement) చేసికొనుటయని అర్థమిచ్చును. "ఒడంబడిక" (deal) యను మాట కూడ మనకందరికిని తెలిసినదే. "నిబంధన" అనుమాటకు బదులుగా "ఒడంబడిక" అనుమాటను ప్రయోగించి ఒకే విషయమును గూర్చి మాట్లాడగలము. రెండు వర్గములవారు నిబంధనాత్మక సంబంధములోనికి ప్రవేశించుటకు, నిబంధన ఒక వర్గము వారిచే అనుగ్రహింపబడవలెను. మరియు మరియొక వర్గమువారు దానిని అంగీకరింపవలసియున్నది. ఇరువర్గముల వారును నిబంధనలోని షరతుల (rules)ను గైకొనిన యెడల, ఆ నిబంధన యొక్క సంపూర్ణ లక్ష్యము (the design) సాధింపబడును.

దేవుని రాజ్యమును పాలించు రాజుగా యేసు పరలోకమునకు తిరిగివెళ్ళిన తరువాత దేవుడు మానవాళికి ఒక క్రొత్త నిబంధనను అనుగ్రహించెను. ఈ క్రింది లేఖనము ఆ నిబంధనను క్లుప్తీకరించుచున్నది.

*"ఆ దినములైన తరువాత ఇశ్రాయేలు ఇంటివారితో నేను చేయబోవు నిబంధన ఏదనగా, వారి మనస్సులో నా ధర్మవిధులను ఉంచెదను. వారి హృదయముల మీద వాటిని వ్రాయుదును. నేను వారికి దేవుడనై యుందును. వారు నాకు ప్రజలై యుందురు. నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనను అని ప్రభువు సెలవిచ్చుచున్నాడు."* *హెబ్రీ. 8:10-12*

ఈ లేఖనమును అర్థము చేసుకొనుటకు బైబిలు చరిత్రను ఒకింత ఎరుగుట మనకు అవసరము. యాకోబు అని పేరు పెట్టబడిన యొక కుమారుని కలిగియుండిన ఇస్సాకు యొక్క తండ్రియగు అబ్రాహామునకీయబడిన వాగ్దానములను గూర్చి ఆదికాండము పన్నెండవ అధ్యాయములో మనము చదువుదుము. యూదా జనాంగము యొక్క ఆరంభమిదే. యాకోబు యొక్క పేరును దేవుడు ఇశ్రాయేలుగా మార్చెను. ఇశ్రాయేలు అనగా దేవునితో పాలించుట. యాకోబు వంశస్థులను యేసు యుగ యుగములు పాలించునని ఒక దూత మరియతో చెప్పెను (లూకా 1:30-33). యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళక పూర్వము దేవుని రాజ్యము ఇశ్రాయేలు ఇంటివారితో గుర్తింపబడినది. దావీదు కుమారుడైన సొలొమోను మానవప్రమేయమైన (man dimension) దేవుని రాజ్యముపై పరిపాలన చేసెను. అదే ఇశ్రాయేలు జనాంగము (1 దినవృ. 28:5). సొలొమోను పరిపాలన అనంతరము ఈ రాజ్యము రెండుగా విభజింప బడినది. అందువలన అది యూదా ఇంటి వారనియు. ఇశ్రాయేలు ఇంటి వారనియు కొంతకాలము పిలువబడినది. ఇశ్రాయేలు ఇంటివారితో సంఘమునకుగల సంబంధము తెలిపి, సంఘ సభ్యులు ఎట్లు దేవుని రాజ్యపౌరులైయున్నారో ఈ క్రింది రేఖాచిత్రము (dia-gram) వివరించుచున్నది.




**దేవుని రాజ్యము**

**• ఇశ్రాయేలు యింటివారు • సంఘము • రాజ్యపౌరులు**

అబ్రాహాము ద్వారా వాగ్దానము చేయబడిన ఆశీర్వాదములలో జనాంగము లన్నిటిలోని ప్రజలు చేరియుండిరని గలతీ. 3:8-14లో మనము నేర్చుకొందుము. మనము ఇశ్రాయేలీయులము కాకపోయినను, బాప్తిస్మమందు క్రీస్తును ధరించు కొన్నప్పుడు అబ్రాహాము యొక్క సంతాన మవుదుము. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" అని పౌలు చెప్పెను (గలతీ. 3:27). యేసు పరలోకమునకు తిరిగివెళ్ళిన తరువాత "దేవుని ఇశ్రాయేలు" క్రీస్తుసంఘముగా గుర్తింపబడినది (గలతీ 6:16). నేడు దేవుడు అన్యజనుల (జనాంగములు)తోను, అలాగుననే యూదులతోను తన యొక్క నిబంధన చేయుచున్నాడు (రోమా. 9:23-26). దేవుని యొక్క క్రొత్త నిబంధనను అంగీకరించిన మనమందరము దేవుని యొక్క ఇంటిలో ఏకముగా "కట్టబడి" చక్కగా "అమర్చబడు" చున్నాము (ఎఫెసీ. 2:13-22).

హెబ్రీ పత్రిక నుండి ముందుగా ప్రస్తావించుకొనిన లేఖన భాగములోని దేవుని క్రొత్త నిబంధన యొక్క మూడు ముఖ్య భాగములను మరియు వాటి ఫలితమును దయచేసి గమనింపుడి. మొదటిగా దేవుడు మన దోషముల విషయమై దయగలిగి మన పాపములను ఎన్నడును జ్ఞాపకము చేసికొననని నిబంధన లేక వాగ్దానమును చేయుచున్నాడు. తత్ఫలితముగా, ఆయన మనకు నీతిని వరముగా ఇచ్చుచున్నాడు. ఏలయనగా ఆయన మన పాపహృదయములను, మనస్సులను శుద్ధీకరించుచున్నాడు. మురికి హృదయముల మీదను, మనస్సుల మీదను దేవుడు వ్రాయజాలడు. కావున, దేవుడు మనకు క్రొత్త నిబంధన అనుగ్రహించగలుగుటకు ముందే పాపక్షమాపణ కొరకు యేసు యొక్క సిలువ అవసరమై యుండెను. "ఇది నా రక్తము అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న క్రొత్త నిబంధన రక్తము" అని తన మరణమునకు ముందు అంతిమ రాత్రి భోజన సమయమున యేసు చెప్పెను. (మత్తయి. 26:28).

రెండవదిగా, దేవుడు తన యొక్క జీవనియమములను మన యొక్క హృదయముల మీదను, మనస్సుల మీదను వ్రాయును. యేసు క్రీస్తు యొక్క శీలము మరియు వ్యక్తిత్వ సారూప్యములోనికి ఆత్మీయముగా పెరుగుట దాని ఫలితమై యున్నది (రోమా. 8:29; 2 కొరింథీ. 3:3-18). తన యొక్క బిడ్డలుగా ఉండవలెనని దేవుడు మనలను నిర్మించెను. అయితే, కేవలము అది పేరుకు మాత్రము కాదు.



దేవుని కుమారులవలె మనము ఆలోచింపవలెను, ప్రవర్తింపవలెను మరియు అనుభూతి చెందవలెను. దేవుడు తన యొక్క ధర్మవిధులను మన యొక్క మనస్సులలోను, హృదయములలోను వ్రాయుచుండినపుడు ఇది సంభవించుటకు ఆరంభించును. ప్రభువును తెలిసికొనుటకు క్రొత్త నిబంధన మనకు సహా యము చేయును. నిత్యజీవమును పొందుటకు ఇది అవసరము. ప్రార్థన చేయుచు యేసు ఈ క్రింది విధముగా చెప్పెను.

*"అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్య జీవము"* *యోహాను 17:3*

మన యొక్క ఉద్వేగముల (హృదయములు) మీదను వివేచనల (మనస్సులు) మీదను దేవుడు వ్రాయు లేక ముద్రించు నియమములు యేసు క్రీస్తు యొక్క శీలము, వ్యక్తిత్వములయందు కనుగొనబడును. ఇది మనమెరిగినదే. ఏలయనగా, క్రైస్తవులుగా మనము క్రొత్త నిబంధనను అంగీకరించుచుండి, మన ఆలోచనా ధోరణిలోను, ప్రవర్తనలోను క్రీస్తు సారూప్యము లోనికి మార్పుచెందుదుము. మిగిలిన మన జీవితకాలమంతయు మన ఆలోచనలన్నింటిని యేసు స్వభావమునకు చెరపట్ట బడునట్లు దేవునికి అవకాశమును ఇచ్చుచుందుము (2 కొరింథీ. 10:5).

*"మనమందరమును ముసుకు లేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దమువలె ప్రతిఫలింపజేయుచు, మహిమ నుండి అధిక మహిమను పొందుచు, ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడు చున్నాము."* *2 కొరింథీ. 3:18*

జీవనియమములో వర్ణింపబడిన జీవపునాణ్యత (quality of life)ను యేసు కలిగియుండెను (రోమా. 8:2). ఆయన జీవము మన జీవితములకు వెలుగైయున్నది (యోహాను 1:4). యేసుద్వారా ప్రత్యక్షపరచబడిన జీవపు వర్ణన క్రొత్తనిబంధనలో అనుగ్రహింపబడిన నియమములై యున్నవి. నియమమును పాటించక పోవుటే పాపమని మనము గుర్తింపవలసి యున్నది (యోహాను 3:4). నిత్యజీవము అనుమాటలోని జీవము నిర్వచించబడునట్లు ఈ నియమములు జీవమును నిర్వచించును. మన ఆత్మలను రక్షించుటకవి సమర్థవంతమైనవి. ఏలయనగా, పరలోకమందు జీవించు వారి యొక్క పోలికలో మన అంతరంగములయందు మార్పును అవి కలిగించును (యాకోబు 1:21). అవి పది అజ్ఞలు కావు. కాని, జీవనియమమునకు మనలను మనము లోబరచుకొనినప్పుడు మోషే ధర్మశాస్త్రము యొక్క నీతివిధిని మనము నెరవేర్చుదుము (2 కొరింథీ. 3:2-8; రోమా. 8:2-4).

మూడవదిగా, దేవుడు మన తండ్రియగుననియు మనము ఆయన ప్రజలమగుదు మనియు క్రొత్తనిబంధన తెలుపుచున్నది. తత్ఫలితముగా, మన యొక్క నిజమైన గుర్తింపు మరియు జీవిత లక్ష్యములను మనము సాధింతుము. మనము దేవుని ప్రజలుగానుండవలెనని దేవుడు మనలను సృష్టించెను. మరియు, ఆయన ఒక క్రొత్తనిబంధనను ఇందుకొరకే అనుగ్రహించుచున్నాడు. దేవుడున్నాడనియు, తాను వాగ్దానము చేసిన దానిని చేయుటకు ఆయన సమర్థుడనియు, మనము నమ్మ వలసియున్నది. (రోమా. 4:21; హెబ్రీ. 11:6). సాతాను పని మరియు మానవ భ్రష్టత్వము అను వాటికి బదులు మనమింకను దేవుని కుమారులము కాగలుగుదుము. మరియు, దేవునిరాజ్యమును స్వతంత్రించు కొందుము (గలతీ. 4:7).

క్రొత్తనిబంధనలో దేవుని పాత్ర స్థిరపరచబడెను (arranged). మనకొరకు ఆయన "క్రీస్తునందు" ఆత్మసంబంధమైన ఆశీర్వాదములన్నిటిని సిద్ధపరచి యున్నాడు (ఎఫెసీ. 1:3-6). దేవుని యొక్క క్రొత్తనిబంధనను అంగీకరించుట మన పాత్రయై యున్నది. ఈ అంగీకారము పాపక్షమాపణ నిమిత్తమైన బాప్తిస్మమునకు ముందు మనము కనుబరచు మన యొక్క విశ్వాసము మరియు మారుమనస్సు అనువాటితో ఆరంభమవును (అపో. కార్య. 8:35-38; కొలొస్స. 2:9-14). ఎప్పుడైతే మనము క్రొత్తగా జన్మించుదుమో అప్పుడు రక్షింపబడిన ప్రజలతో ప్రభువు మనలను చేర్చును (అపో. కార్య. 2:47). మనము ఆయన యొక్క సంఘమై క్రీస్తు యొక్క శరీరములో అవయవములుగా పని చేయుదుము (ఎఫెసీ. 1:22-23). సంఘములో మనము నిర్వహింపవలసిన పాత్ర మరియు బాధ్యతలు స్వీకరించకుండ మనము క్రొత్త నిబంధనను అంగీకరించలేము. సంఘము యొక్క సహాయము మనకు అవసరము. మరియు, ఆత్మీయ పెరుగుదలకు మనము సంఘమునకు అవసరమై యున్నాము. దయచేసి, ఎఫెసీ 4:11-16 చదువుము. సంఘము క్రీస్తు యొక్క శరీరమైయున్నందున వివిధ స్థానిక సంఘములను అపొస్తలుడైన పౌలు ఈ క్రింది విధముగా గుర్తించెను.

*"పవిత్రమైన ముద్దుపెట్టుకొని యొకనినొకడు వందనములు చేయుడి. క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి."* *రోమా. 16:16*

మనము దానిని అంగీకరించి మిగిలిన మన జీవితకాలమంతటిలో దేవునితో ఈ నిబంధనాత్మక సంబంధము కలిగి జీవించునట్లు దేవుడు మన కొరకు ఆశీర్వాదములు మరియు నియమములను ఏర్పాటు చెసెను. భూమిపై క్రైస్తవజీవిత సారాంశమిదే. "క్రీస్తునందు" క్రైస్తవుల యొక్క పరిస్థితిని క్లుప్తీకరించుటకు **"నీతిమంతులుగా తీర్చెను"** అనుమాట ఎట్లు యుక్తమైనమాటో మన తదుపరి పాఠములో మనము చూచెదము.

**A. సరియైన జవాబు క్రింద గీత గీయుము.**

**1. నిబంధన అనుమాటకు భావమేమనగా.**

- **a.** మన అంతస్తు మారుట.
- **b.** ఒక ఒప్పందమును చేయుట.

**2. క్రొత్తనిబంధన అనుగ్రహింపబడినదెవరికనగా.**

- **a.** యూదులు, అన్యులు అను ఇరువర్గములకు.
- **b.** అన్యులకు మాత్రమే.

**3. ఈనాడు దేవుని ఇశ్రాయేలు ఎవరనగా.**

- **a.** క్రీస్తుయొక్క సంఘము.
- **b.** పాలస్తీనాలో నివసించు ప్రజలు.

**4. దేవునియొక్క క్రొత్తనిబంధనను అంగీకరించువారి హృదయములలోను, మనస్సుల లోను దేవుడు వ్రాయు నియమములేవనగా.**

- **a.** పది ఆజ్ఞలు.
- **b.** యేసుక్రీస్తు యొక్క మూర్తిమంతము(personality)లో కనుగొనబడునవి.

**5. దేవుని క్రొత్తనిబంధనలోని ఒక భాగము క్రైస్తవులకు అనుగ్రహించునదేమగా.**

- **a.** గుర్తింపు.
- **b.** భౌతిక దీవెనలు.

**B. పాఠములో ఎత్తివ్రాయబడిన లేఖనముల నుండి ఖాళీలను పూరింపుము.**

1. "వారి ........................................................................................ లో నా ధర్మవిధులను ఉంచెదను. వారి ........................................... మీద వాటిని వ్రాయుదును."
2. "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే .........................................................................."
3. "ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న ................................................................"
4. "నేను వారికి ..........................................................................నై యుందును. వారు నాకు ........................................................... లై యుందురు."
5. "వారి .........................................లను ఇక ఎన్నడును జ్ఞాపకము చేసికొనను."

**C. సత్యమా? అసత్యమా? దయచేసి, సరియైన జవాబుకు టిక్కు పెట్టుము.**

| | | | |
|---|---|---|---|
| 1. | దేవుని క్రొత్తనిబంధనను యేసు యెరూషలేములో బోధించినప్పుడు యూదులకు అనుగ్రహించెను. | (సత్యము) | (అసత్యము) |
| 2. | క్రొత్తనిబంధనలోని మూడు విభిన్న భాగములను హెబ్రీ గ్రంథకర్త వరుసగా వ్రాసెను. | (సత్యము) | (అసత్యము) |
| 3. | ఒడంబడికలోని నిబంధనలను ఇరువర్గముల వారును అనుసరించినపుడు ఆ నిబంధన యొక్క ఉద్దేశ్యము సాధింపబడును. | (సత్యము) | (అసత్యము) |
| 4. | సొలొమోను పరిపాలన తరువాత ఇశ్రాయేలు ఇంటివారును, యూదా ఇంటివారు ఏర్పడిరి. | (సత్యము) | (అసత్యము) |
| 5. | క్రొత్తనిబంధన గ్రంథములో సంఘము గుర్తింపబడలేదు. | (సత్యము) | (అసత్యము) |
| 6. | సంఘములో ఒక సభ్యునిగా పనిచేయుట అవసరము. | (సత్యము) | (అసత్యము) |
| 7. | క్రైస్తవుల జీవితములకు యేసుయొక్క జీవము వెలుగై యున్నది. | (సత్యము) | (అసత్యము) |
| 8. | క్రొత్తనిబంధనలో దేవుని పాత్ర ముందుగానే సిద్ధపరచబడినది. | (సత్యము) | (అసత్యము) |
| 9. | ఆజ్ఞాతిక్రమమే పాపము. | (సత్యము) | (అసత్యము) |
| 10. | అబ్రాహాముయొక్క సంతానమగుట అన్యునికి సాధ్యమే. | (సత్యము) | (అసత్యము) |

ఈ కోర్సును పూర్తిచేయగోరు వారు మాకు వ్రాయండి మీరు పూర్తి చేసిన ప్రశ్నావళి మాకు పంపిన యెడల వాటిని దిద్ది తిరిగి మీకు పంపగలము.